అధికారులతో కలిసి రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

అన్నింటా అదానీ కాలుష్యం..!

- చుట్టుపక్కల గ్రామాలపై ప్రభావం
- జెన్‌కోకు తప్పని ఇక్కట్లు
- విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం

తాడిపత్రి మండలం తలారి చెరువు వద్ద 400 మెగావాట్ల ఏర్పాటైన సోలార్ పార్కు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అదానీ సిమెంటు పరిశ్రమ కాలుష్యం కాటుతో చుట్టుపక్కలున్న వారి జీవనం దుర్భరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ప్రభావం ప్రజల జీవనంపైనే కాకుండా జెన్‌కోకూ ఇక్కట్లను తెచ్చిపెడుతోంది. జిల్లాలోని తాడిపత్రి మండలం తలారిచెరువు వద్దనున్న పెన్నా సిమెంటు పరిశ్రమను అదానీ ఇటీవలనే టేకోవర్ చేసిన విషయం తెలిసిందే. గతంలో పెన్నా సిమెంట్ నడుస్తున్న సమయంలో దుమ్ము పెద్దగా బయటకు రాకుండా కాలుష్య నియంత్రణకు అవసరమైన చర్యలు చేపడుతూ రావడంతో అంత పెద్దగా ఇబ్బందుల్లేకుండా ఉంటూ వచ్చాయి. ఇటీవల అదానీ సంస్థ దీన్ని తీసుకున్నాక కాలుష్యం నియంత్రణ చర్యలపై పెద్దగా దృష్టి సారించలేదన్న ఆరోపణలున్నాయి. ఈ ప్రభావం చుట్టుపక్కల గ్రామాలపైనేకాకుండా అక్కడున్న జెన్‌కో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంపైనా పడుతోంది. ఇలాగైతే తమకు ఇబ్బందులు తప్పవని జెన్‌కో అధికారులు ఇప్పటికే అదానీ సంస్థకు, కాలుష్య నియంత్రణ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం.

ఎపి జెన్‌కోపై కాలుష్యకాటు

తాడిపత్రి మండలం తలారి చెరువు వద్ద 400 మెగావాట్ల సోలార్ పార్కు 2019లో ప్రారంభమైంది. అప్పటి నుంచి రోజుకు రెండు మిలియన్ యూనిట్ల నుంచి నాలుగు మిలియన్ యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పదాన జరుగుతూ వస్తోంది. ఇటీవల అదానీ సిమెంటు పరిశ్రమ నుంచి వస్తున్న దుమ్ము సోలార్ ప్యానళ్లపై పడుతోంది. సాధారణంగా నెలలో రెండు సార్లు ప్యానళ్లు శుభ్రం చేస్తే సరిపోయేది. అదానీ పరిశ్రమ నుంచి వస్తున్న దుమ్ముతో ఇప్పుడు ఎన్నిసార్లు శుభ్రం చేసినా ప్యానళ్లపై ఉన్న దుమ్ముపోవడం లేదని అక్కడి ఇంజినీర్లు వాపోతున్నారు. దుమ్మును తొలగించేందుకు కెమికల్ వేసినా ప్రయోజనం ఉండటం లేదని చెబుతున్నారు. ఈ విషయాన్ని సిమెంటు యాజమన్యం దృష్టికే కాకుండా కాలుష్య నియంత్రణ మండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.

గ్రామాలపైనా ప్రభావం

తలారి చెరువుతోపాటు, పక్కనున్న గ్రామాలపైనా కూడా ఈ దుమ్ము ప్రభావం ఇటీవల పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. పెన్నా సిమెంటు యాజమాన్యం ఉన్నంత వరకు నివారణ చర్యలు కొంత ఉండేవని, ఇటీవలి కాలంలో అవేవి లేకుండా పోయిందని చెబుతున్నారు. కార్మికులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతంలో నీళు చల్లడం ద్వారా దుమ్ము ఎగసకుండా చర్యలుండేవని, ఇటీవలి కాలంలో అవి లేకపోవడంతో పనిచేసే కార్మికులు కూడా ఆ ప్రాంతంలో పని చేస్తున్న చోట ఇబ్బందులు పడుతున్నట్టు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలి

అదానీ సిమెంటు పరిశ్రమ ద్వారా వస్తున్న కాలుష్య నియంత్రణకు చర్యలు చేపట్టాలి. లేకపోతే ప్రజలేకాకుండా పక్కనున్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రమైన జెన్‌కోకు ఇబ్బందులు తప్పవు. అధికారులు స్పందించి కాలుష్య నియంత్రణకు అవసరమైన అన్ని రకాల చర్యలను సిమెంటు యాజమాన్యం తీసుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలి.

ఓ.నల్లప్ప,
సిపిఎం జిల్లా కార్యదర్శి.

అనంతలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్

భూసేకరణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో అందుకు అవసరమైన భూసేకరణ చేపట్టాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జిల్లా స్కిల్ డెవలెప్మెంట్ కార్యాలయం వద్దనున్న భూమిని, సెంట్రల్ యూనివర్సిటీ అడ్మిన్ బిల్డింగ్‌ను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు కంపెనీల భాగస్వామ్యంతో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ల్యాబ్‌ను జిల్లాలో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం అవసరమైన భూసేకరణ చేపట్టాలన్నారు. రాయలసీమకు సంబంధించి అనంతలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ సెంటర్ కోసం నగరంలో ఎక్కడెక్కడ స్థలం ఉంది అనేది పరిశీలించి 24 గంటల్లోగా నివేదిక ఇవ్వాలని జిల్లా స్కిల్ డెవలెప్మెంట్ అధికారి, సర్వే ఏడీ, తహాశీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవ నాయుడు, జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ హెచ్.సుదర్శన్ రావు, సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ॥కోరి, జిల్లా స్కిల్ డెవలెప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, సర్వే ఏడీ రూప్ల నాయక్, తహాశీల్దార్ హరికుమార్, మండల సర్వేయర్ రఘునాథ్ పాల్గొన్నారు.

'పది' పరీక్ష కేంద్రాల తనిఖీ

అనంతపురం నగరం కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని సిబ్బంది, అధికారులకు సూచించారు. కాగా బుధవారం జరిగిన పదవ తరగతి హిందీ పరీక్షకు 30,862 గాను 30,537 మంది హాజరు అయ్యారు. 325 మంది గైర్హాజరు అయ్యారు. కలెక్టర్ వెంట డిఇఒ ప్రసాద్ బాబు, అనంతపురం రూరల్ తహాశీల్దార్ హరిబాబు పాల్గొన్నారు.

రేషన్‌కార్డు ఈకెవైసి ఇప్పుడొద్దు

సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో రేషన్ కార్డులోని కుటుంబ సభ్యులతో ఈకెవైసి చేసే విధానాన్ని కొన్ని రోజులు వాయిదా వేయాలని సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో టిడిపి కూటమి ప్రభుత్వం రేషన్ కార్డులోని సభ్యులందరూ ఈకెవైసి చేయించుకోవాలనే నిబంధన పెట్టిందన్నారు. దీని వల్ల పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈకెవైసి మార్చి 20వ తేదిలోగా చేసుకోవాలంటూ ప్రభుత్వం గడువు విధించడంతో రేషన్‌కార్డు దారుల్లో ఆందోళన నెలకొందన్నారు. ఈకెవైసికి సిపిఎం వ్యతిరేకం కాదని ప్రస్తుతం ఇది సమయం కాదనేది తమ అభిప్రాయం అన్నారు. పరీక్షలన్నీ పూర్తయ్యే దశకు వచ్చాయని, కావున ప్రభుత్వం గమనించి ఈకెవైసి ప్రక్రియను కొన్ని రోజులు వాయిదా వేయాలని, లేనిపక్షంలో గడువు పెంచాలని డిమాండ్ చేశారు.

వ్యాయామంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-అనంతపురం

సంపూర్ణ ఆరోగ్యం కోసం అత్యుత్తమ వ్యాయామాల్లో యోగా ప్రథమంగా నిలుస్తుందని యోగా శిక్షకులు రిత్ దేవ్ గురూజీ తెలిపారు. అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో గత ఐదు రోజులుగా పతంజలి యోగా పీటం (ప్రీ ఇంటిగ్రేటెడ్ యోగా థెరపీ క్యాంపు) ఆధ్వర్యంలో పతంజలి యోగా థెరపీ కార్యక్రమాన్ని బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా యోగా శిక్షకులు రిత్‌దేవ్ గురూజీ మాట్లాడుతూ యోగా శరీరంతో పాటు మెదడు ఇతర అన్ని అవయవాల మీద ప్రభావం చూపుతుందన్నారు. క్రమం తప్పకుండా యోగా సాధన చేస్తే ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించ వచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, పతంజలి థెరపీ ప్రతినిధులు రవి, శర్మ, గోవింద రెడ్డి పాల్గొన్నారు.

కొండకు నిప్పు పెట్టడంతో ఎగిసి పడుతున్న మంటలు

కొండకు నిప్పు..!

మట్టి అక్రమ తరలింపు కోసమేనా..?

ప్రజాశక్తి-యల్లనూరు

ఇటీవల మండలంలోని అటవీ ప్రాంతాలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెడుతున్నారు. ఇది ఆకతాయలు చేస్తున్న పనా లేక కొందరు కావాలనే కొండలకు నిప్పుపెడుతున్నారా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. కొండలో ఉన్న మట్టిని అక్రమంగా తరలించేందుకు కావాలనే నిప్పుపెడుతున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి వాటిపై నిఘా ఉంచాల్సిన సంబంధిత అటవీ శాఖ అధికారులు మట్టిమాఫియాతో చేతులు కలిపి వారికి సహకరిస్తున్నారనే చర్చ మండలంలో నడుస్తోంది. మండల పరిధిలోని బొప్పేపల్లి కోనలో మట్టిని అక్రమంగా తరలించేందుకు వీలుగా ఇటీవల కొందరు కొండకు నిప్పు పెట్టారనే విమర్శలు విన్పిస్తున్నాయి. కొండలోని రాళ్లను పక్కకు నెట్టి వాటి కింద మట్టిని తోడి సొమ్ము చేసుకుంటున్నారు. బొప్పేపల్లి నుంచి పుట్లూరు మండలం చాలవేముల తదితర ప్రాంతాలకు మట్టిని తరలిస్తున్నా అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మట్టిమాఫియాను ఇలాగే వదిలేస్తే అటవీ ప్రాంతం మొత్తం అంతరించిపోయే ప్రమాదం ఉందని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తమ స్వార్థం కోసం కొండకు నిప్పుపెడుతున్న వారిపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కొండలో అక్రమంగా మట్టిని తరలించిన ఆనవాళ్లు

బకాయి వేతనాలు చెల్లించాలి

మంత్రి పయ్యావుల కేశవ్‌కు సిఐటియు వినతి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

శ్రీసత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా పథకంలో పని చేస్తున్న కార్మికులకు బకాయి వేతనాలు, పిఎఫ్ తక్షణమే చెల్లించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణావృద్ధి శాఖ కార్యదర్శి శశిభూషణ్‌లను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓబులు సమస్యలపై మంత్రి, కార్యదర్శికి వివరించారు. తాగునీటి కార్మికులు పని చేసినందుకు వేతనాలు అడుక్కోవాల్సి వస్తోందన్నారు. మూడు నెలలకు ఒకసారి రోడ్డు ఎక్కి ఆందోళన చేస్తే తప్పా స్పందించే పరిస్థితి లేదన్నారు. సమ్మె సందర్భంలో జిల్లా యంత్రాంగం హామీలు ఇచ్చి విరమింపజేస్తారని ఆ తరువాత హామీలు అమలు కావడం లేదన్నారు. అరకొర వేతనాలు ఇచ్చి యథావిధిగా సమస్యలు ఉత్పన్నం కావడం కార్మికులకు, ప్రజలకు ఇబ్బందిగా ఉందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా తాగునీటి కార్మికుల కష్టాలు తీరడం లేదన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వ తాగునీటి కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించి బకాయి వేతనాలు, పిఎఫ్ చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం క్వాలిటీ కంట్రోల్ క్వాలిటీ అసెస్‌మెంట్, లీటర్ బేస్ వేతనాలు చెల్లింపు విధానం తీసుకొచ్చిందని వాటిని రద్దు చేయాలన్నారు. మోటార్‌లు, పైప్‌లైన్‌లు మార్పు చేయాలన్నారు. తాగునీటి సరఫరా పథకాన్ని ప్రభుత్వ ఆధీనంలోనే నిర్వహించాలని కోరారు. దీనికి స్పందించిన మంత్రి పయ్యావుల కేశవ్ తప్పకుండా కార్మికుల బకాయి వేతనాలు చెల్లించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మిగతా సమస్యలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాగునీటి పథకం కార్మికులు ప్రభాకర్, వన్నూరుస్వామి, అశోక్ పాల్గొన్నారు.

మంత్రికి కేశవ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఓబులు, తాగునీటి సరఫరా కార్మికులు

జి.హేమలతకు డాక్టరేట్

ప్రజాశక్తి -అనంతపురం

శ్రీ కష్ణదేవరాయ విశ్వవిద్యాలయం సమాజ శాస్త్ర సహాయాచార్యులు డాక్టర్.చాగంటి రామిరెడ్డి పర్యవేక్షణలో పిహెచ్‌డి పూర్తి చేసిన అనంతపురం ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అధ్యాపకురాలు జి.హేమలత పిహెచ్‌డి అందుకుంది. ఈమె "అనంతపురం జిల్లాలో వృద్ధ మహిళల జీవన ప్రమాణాలు – సవాళ్లు" అనే అంశంపై పరిశోధనలు చేశారు. వృద్ధ మహిళల జీవన ప్రమాణాలు పెంచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరిన్ని పథకాలు ప్రవేశ పెడితే వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తన పరిశోధన ద్వారా తెలియజేశారు. హేమలతకు పిహెచ్‌డి రావడంపై విభాగాధిపతి, డైరెక్టర్ డైరెక్టరేట్ ఆఫ్ ఎవాల్యూయేషన్స్ ఆచార్య జివి.రమణ, తోటి పరిశోధకులు, అభినందనలు తెలియజేశారు.

కామ్రేడ్ మల్లు స్వరాజ్యంకు నివాళి

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణంలోని సిఐటియు కాలనీలో బుధవారం కామ్రేడ్ మల్లు స్వరాజ్యం వర్ధంతి కార్యక్రమాన్ని ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐద్వా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జ్యోతి, రంగమ్మ, ఉపాధ్యక్షురాలు ఎన్.లక్ష్మీబాయి మాట్లాడుతూ కామ్రేడ్ మల్లు స్వరాజ్యం భూమి, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు. పదేళ్ల వయసులోనే సాంఘిక దురాచారాలపై పిడికిలి బిగించి తిరుగుబాటు చేసిన వీర వనిత అన్నారు. సాహసమే ఊపిరిగా ఆమె జీవిత ప్రస్థానం కొనసాగిందన్నారు. ఆమె ఆశయ సాధన కోసం మహిళలందరూ చైతన్యంతో ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలపై ఉద్యమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో నాయకురాళ్లు సరస్వతి, లక్ష్మీదేవి, జయమ్మ, మేరీ, శివమ్మ, లక్ష్మీబాయి, డివైఎఫ్ఐ నాయకులు సురేంద్ర, సిఐటియు కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆసుపత్రి సమస్యలను పరిశీలించండి : కాలవ

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం ఆసుపత్రిలో వైద్యసేవలు, మౌలిక వసతుల కల్పనపై సమర్పించిన వినతులను త్వరితగతిన పరిశీలించి పరిష్కారం చూపాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు బుధవారం అసెంబ్లీలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖను కోరారు. ఇప్పటికే పలుమార్లు విన్నవించినా స్పందన లేదన్నారు. పట్టణంలో పెద్దాసుపత్రి ఉన్నా ప్రజలు వైద్యం కోసం బళ్లారికి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 22 వైద్యుల పోస్టులు మంజూరైనా 14 పోస్టులు నేటికీ భర్తీ చేయలేదన్నారు. 8 మందిలో ఇద్దరు అనధికార సెలవుపై వెళ్లగా, ఒకరు సస్పెండ్ అయ్యారని, మరొకరు దీర్ఘకాల సెలవులో ఉన్నారన్నారు. ప్రస్తుతం కేవలం నలుగురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారన్నారు. భవనాల నిర్మాణ పనులు 95శాతం పూర్తయ్యాయని, పెయింటింగ్, ఫర్నిచర్ ఏర్పాటు చేస్తే త్వరగా ప్రారంభించవచ్చన్నారు.

పారిశుధ్య సమస్యలు రానీయొద్దు : కమిషనర్

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నగరంలో పారిశుధ్య సమస్యలు రానీయకుండా అన్ని చర్యలూ తీసుకోవాలని కమిషనర్ బి.బాలస్వామి సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. బుధవారం నగరంలోని పలుచోట్ల పారిశుధ్య పనులను పరిశీలించారు. మెయిన్ రోడ్డు కూడలి వద్ద చెత్త కుప్పలను తొలగించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. ఆదిమూర్తి నగర్, గుల్జార్‌పేట, రైల్వే ఫీడర్ రోడ్డు, వేణుగోపాల్ నగర్, తాడిపత్రి బస్టాండు, గాంధీ బజార్, ఉమా నగర్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఓల్డ్ టౌన్ మటన్ మార్కెట్ ముందు అపరిశుభ్రత ఎక్కువగా ఉండడంతో సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులును పిలిపించి కాలువలో పడిన చెత్తాచెదారం, వ్యర్థాలను వెంటనే తీయించారు. తిలక్ రోడ్‌లో మంగళవారం రాత్రి తాగునీటి పైప్‌లైన్ లీక్ అవుతోందన్న ఫిర్యాదు నేపథ్యంలో వెంటనే దానిని మరమ్మతు చేయించగా కమిషనర్ దానిని పరిశీలించారు. గుత్తి రోడ్డు సర్కిల్లో ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయంలో హౌసింగ్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి రాని ఇద్దరు సిబ్బందికి మెమోలు జారీ చేశారు.

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్ బి.బాలస్వామి

6వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-యల్లనూరు

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 6వ తరగతి, ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఇఒ–2 పరమేశ్వరరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రానున్న విద్యా సంవత్సరానికి 6వ తరగతి, ఇంటర్ ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

21న పప్పూరు రామాచార్యులు వర్ధంతి

ప్రజాశక్తి-అనంతపురం

స్వాతంత్ర్య సమరయోధుడు, శ్రీ సాధన పత్రిక సంపాదకుడు, సహకార గ్రంథాలయ ఉద్యమాల నేత, అనంతపురం పురపాలక సంఘం మాజీ అధ్యక్షులు, శాసనసభ్యులు, కవి రాయలసీమ వైతాళికుడు పప్పూరు రామాచార్యులు 53వ వర్ధంతి కార్యక్రమాలను ఈ నెల 21న నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రామాచార్యులు స్మారక కమిటీ ఆధ్వర్యంలో 21వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు అనంతపురం జిల్లా జడ్జి బంగ్లా ఎదురుగా ఉన్న పప్పూరు రామాచార్యులు విగ్రహానికి ప్రముఖులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించనున్నారు. ప్రజలు, సాహితీవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని స్మారక కమిటీ నిర్వాహకులు హెచ్.నాగలింగయ్య, జి.బాలసుబ్రమణ్యం, డాక్టర్ నానీల నాగేంద్ర, పూజారి ఈరన్న తెలిపారు.

కౌలు రైతు రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

ప్రజాశక్తి-ఉరవకొండ

కౌలు రైతు రక్షణ కోసం నూతన కౌలు ముసాయిదా చట్టాన్ని అమలు చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు పెద్ద ముష్టూరు వెంకటేశులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మండలం లోని చిన్న ముష్టూరు సచివాలయంలో పంచాయతీ సెక్రటరీకి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు పంపిణీ చేయకపోవడంతో ఈ క్రాప్ నమోదు చేసుకోవడానికి వీలు లేకపోయిందన్నారు. తద్వారా బ్యాంక్ రుణాలు, నష్టపరిహారం, పంటల బీమా, మద్దతు ధరలు ఏవీ పొందలేకపోయారన్నారు. ఎన్నికల హామీ మేరకు కూటమి ప్రభుత్వం ప్రస్తుత శాసనసభ సమావేశాల్లోనే నూతన కౌలు చట్టాన్ని ఆమోదించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు తిమ్మప్ప, కిష్టప్ప, రామప్ప,తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులతో సుంకం వసూలు చేయెద్దు

వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణంలోని చిరు వ్యాపారుల నుంచి సుంకం వసూలు చేయరాదని సిఐటియు అనుబంధ చిరు వ్యాపారుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాల యం ఎదుట చిరు వ్యాపారులు ధర్నా చేపట్టారు. సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు మాట్లాడుతూ పట్టణంలో పలువురు చిరు వ్యాపారులు రోడ్డు పక్కన తోపుడు బండ్లు, గంపలు పెట్టుకుని పండ్లు విక్రయిస్తూ, చెరుకు రసం, వివిధ రకాల వ్యాపారాలు నిర్వహిస్తూ కుటుంబా లను పోషించు కుంటున్నారన్నారు. సుంకం పేరుతో వారిపై భారం మోపడం తగదన్నారు. వెంటనే సుంకం వసూలును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దిన, వారపు సుంకాన్ని గెజిట్ ప్రకారం వసూలు చేయాలని, అధికంగా వసూలు చేసే వారి కాంట్రాక్టు రద్దు చేసి వారిపై చర్యలు తీసుకోవాల న్నారు. అనంతరం కమిషనర్ నయీామ్ అహమ్మద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, శివన్న, హాజీ, వెంకీ, చందు, డివైఎఫ్ఐ నాయకులు సురేంద్ర, ఎస్ఎఫ్ఐ రమేష్, వెంకీ, చందు, ఆటో హరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి www.prajasakti.com

8 వారాలుగా బిల్లులివ్వకపోతే ఎలా బతకాలి..?

ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి.. 'ఉపాధి' పనులను పరిశీలించిన రైతు, వ్యకాసం నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఉపాధి హామీ కూలీలకు 8 వారాలుగా బిల్లులందకపోతే వారు కుటుంబాలను ఎలా పోషించుకో వాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి ప్రశ్నించారు. ఉపాధి కూలీల సమస్యలపై ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన స్కూటర్‌యాత్రలో భాగంగా బుధవారం మండ లంలోని వడ్డుపల్లి, పంపునూరు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, మండల కార్యదర్శి శివశంకర్, సిపిఎం నాయకులు చంద్రిక, రామాంజినమ్మ, రామయ్య పరిశీలించారు. కూలీలు మాట్లాడుతూ 8 వారాల నుంచి బిల్లులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పని చేసిన 15 రోజుల్లోగా బిల్లులు చెల్లించాలని లేనిచో పరిహారం ఇవ్వాలని చట్టంలో పేర్కొన్నా పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. పనిముట్లు, గడ్డపారలు, గంపలు, తాగునీరు, రవాణా ఛార్జీలు, గడ్డపార పదును పెట్టించేందుకు రూ. వంద, గంపకు రూ. పది ఇవ్వాలని, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పిం చాలని కోరారు. ఎండాకాలం కావడంతో నేలలు గట్టిగా ఉండటంతో కూలి గిట్టుబాటు కావడం లేదని, కావున కూలీలకు అనుకూలమైన పనులు కల్పించి రోజు రూ. 600 కూలి వచ్చేలా చర్యలు తీసుకోవా లని విజ్ఞప్తి చేశారు. కొందరు కూలీల జాబ్‌కార్డులను రద్దు చేశారని, వాటిని పునరుద్ధరించా లని అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేదని మహిళా కూలీలు వాపోయారు. నాయకులు మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని, పనిముట్లు ఇవ్వాలని, పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని, గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళనలు చేయాల్సి వస్తుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు

హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు ఆపాలి

ఆత్మకూరు : హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను తక్షణమే ఆపాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు శివశంకర్, చంద్రిక, రామాంజినమ్మ డిమాండ్ చేశారు. వారు బుధవారం మండలంలోని పంపనూరు తండా వద్ద హంద్రీనీవా కాలువను పరిశీలిం చారు. కాలువ లైనింగ్ పనులు చేపట్టేందుకు సిద్ధమవుతున్న కాంట్రాక్టర్లతో మాట్లాడారు. లైనింగ్ చేస్తే భూగర్భ జలాలు అడగంటి పంటలు పూర్తిగా దెబ్బతింటాయన్నారు. కావున లైనింగ్ ప్రారంభించకుండా తిరిగి వెళ్లాలని సూచించారు. కాదని రైతులకు నష్టం చేసే లైనింగ్ పనులను ప్రారంభిస్తే యంత్రాలను పగలగొడతామని హెచ్చరించారు. హంద్రీనీవా ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో రెండు దశల కింద 3,45,000 ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాల్సి ఉందని, అయితే ప్రస్తుత కాలువ సామర్థ్యం అందుకు అనుగుణంగా లేదన్నారు. కావున రానున్న బడ్జెట్‌లో హంద్రీనీవా కాలువ వెడల్పును పదివేల క్యూసెక్కులకు పెంచేందుకు, ఆయకట్టు భూములకు సాగునీరు ఇచ్చేందుకు, పంట కాలువల నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లైనింగ్ టెండర్‌ను తక్షణమే రద్దు చేసి రైతుల ప్రయోజనాలను కాపాడాలని కోరారు.

శింగనమల : మండలంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను బుధవారం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పరిశీలించారు. ఉపాధి కూలీల సమస్యలు, పని ప్రదేశంలో మౌలిక వసతులు, తదితర అంశాలపై ఎపి వ్యకాసం ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుంచి ఉపాధి పని ప్రదేశాల వద్దకు స్కూటర్ యాత్ర చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వ్యకాసం నాయకులు గుమ్మేపల్లికి వెళ్లి పనులను పరిశీలించి కూలీల సమస్యలు తెలుసుకున్నారు. 9 వారాలుగా పని చేస్తున్నా కూలి డబ్బులు అందలేదని కూలీలు వాపోయారు. వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల సమస్యలపై ఈ నెల 20, 21 తేదీల్లో గ్రామ సచివాలయాల్లో అధికారులకు వినతి పత్రాలు ఇస్తామన్నారు. కూలీలు వలస పోకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించాలని, వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు సుంకన్న, రామాంజనేయులు, మునెప్ప, వెంకట్రాముడు, కేశన్న, చిన్నకేశన్న, పెద్ద కేశన్న, వన్నమ్మ, లక్ష్మీదేవి, వీరనారప్ప, కోనప్ప, చిట్టెక్క, ఈరక్క, పెద్ద కుళ్లాయి, నాగలింగేశ్వర, మునెప్ప, ఆదినారాయణ, కేశన్న, నల్లప్ప, వెంకట్రాముడు, మల్లేష్, చిన్న వెంకట రాముడు ఉన్నారు.

గ్రామాల్లో అధికారుల పర్యటన

ప్రజాశక్తి-నార్పల

ఎంపిడిఒ గంగావతి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ జనార్ధన్ బుధవారం మండలంలోని బి.పప్పూరు, బండ్లపల్లి గ్రామాల్లో పర్యటించారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి వెంకటరమణతో కలిసి బండ్లపల్లి జడ్పీ హైస్కూల్‌కు వెళ్లి నీటి సమస్యపై ఆరా తీశారు. ప్రస్తుతం తాత్కాలికంగా పైపులైన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు నీటి సమస్య లేకుండా చూస్తామని, వేసవి సెలవుల అనంతరం కూడా సమస్య ఇలాగే ఉంటే నూతన బోరు వేయిస్తామని వారు ఉపాధ్యాయులకు తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి గోపాల్‌రెడ్డితో కలిసి పప్పూరు గ్రామ ఎస్సీ కాలనీలో పర్యటించి సమస్యాత్మకంగా మారిన డ్రెయినేజీ కాలువను పరిశీలించారు. డ్రెయినేజీ సమస్యను సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని కాలనీ వాసులకు తెలిపారు.

పప్పూరు ఎస్సీ కాలనీలో డ్రైనేజీని పరిశీలిస్తున్న అధికారులు

అధికారులు ఆయా గ్రామాల్లో సచివాలయాల్లో రికార్డులు, రిజిస్టర్లను పరిశీలిం చారు. సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతూ పనివేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ముందస్తుగానే సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చొరవ చూపాలని ఆదేశించారు. వారి వెంట సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు ఉన్నారు.

హై టెన్షన్ విద్యుత్ లైన్ మార్చాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుంతకల్లు

నివాస గృహాల మధ్యలో హై టెన్షన్ విద్యుత్ లైన్లు వేయరాదని డిమాండ్ చేస్తూ బుధవా రం సిపిఎం ఆధ్వర్యంలో కాలనీ వాసులు స్థానిక డిఎఇ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతీప్రసాద్ మాట్లాడు తూ 40 ఏళ్ల క్రితమే పట్టణంలోని ఆలూరు రోడ్డులో ఉన్న విద్యుత్ కార్యాలయం పక్కన ఉన్న ద్వారకా నగర్‌లో ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నా రన్నారు. మరో ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన 33 కెవి విద్యుత్ లైన్‌ను విద్యుత్ శాఖ అధికారులు కాంట్రాక్టర్ల ప్రయోజనం కోసం ద్వారకానగర్, సిఐటియు కాలనీల గుండా ఏర్పాటు చేసే ప్రయత్నా లు చేయడం తగదన్నారు. విద్యుత్ శాఖ అధికారులు పునరాలోచన చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా వేరే

విద్యుత్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

మార్గాల ద్వారా 33 కెవి లైన్ తీసుకుపోవాలని లేనిచో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున నిరాహార దీక్షలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు చంద్రశేఖర్, రామునాయక్, అబ్దుల్లా, సూరి, లక్ష్మీబాయి, ద్వారకానగర్, సిఐటియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంపై అసత్య ప్రచారాలు తగదు

ప్రజాశక్తి-ఉరవకొండ

వ్యవసాయ డివిజన్ కార్యాలయంలో జరిగిన అగ్ని ప్రమాదంపై టిడిపి నాయకులు అసత్య ప్రచారం చేయడం మానుకోవాలని వైసిపి నాయకులు హితవు పలికారు. పట్టణంలోని పార్టీ కార్యాల యంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ఉరవకొండ వ్యవసాయ డివిజన్ కార్యాలయంలో జరిగిన అగ్ని ప్రమాదంపై టిడిపి పార్టీ నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా వైసిపిపై బురద చల్లడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల హామీల అమలులో విఫలమైన కూటమి ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించడానికి రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ ఏ చిన్న సంఘటన జరిగినా వైసిపికి అంటగట్టడం పనిగా పెట్టుకుందన్నారు. ఇకనైనా ఇలాంటి అసత్యాలను మాని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. సమావేశంలో నాయకులు అశోక్‌కుమార్, బసవరాజు, ఓబన్న, ఎర్రిస్వామిరెడ్డి, ఈడిగ ప్రసాద్, వేమన్న, జోగి వెంకటేశులు, గోవిందు, ఆసిఫ్, సిద్దు, మీరంబాషా, రవి, తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

కళ్యాణదుర్గంలో 36 అక్రమ లేఅవుట్లు : మున్సిపల్ కమిషనర్

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

పట్టణంలో అనధికార, అక్రమంగా ఏర్పాటు చేసిన లేఅవుట్లలో స్థలాలు కొనుగోలు చేయవద్దని మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ హెచ్చరించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 36 అక్రమ లేఅవుట్లను గుర్తించామని, అందులో స్థలాలు కొనుగోలు చేసి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. కొందరు అనధికార లేఅవుట్లు వేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, పట్టణ పరిధిలో ఎలాంటి అనధికార లేఅవుట్లను తాము అనుమతించబోమని స్పష్టం చేశారు.

వైసిపి బలోపేతానికి సమిష్టిగా పనిచేద్దాం

ప్రజాశక్తి-కుందుర్పి

మండలంలో వైసిపిని మరింత బలోపేతం చేసేందుకు సమిష్టిగా కృషి చేద్దామని ఆ పార్టీ మండల కన్వీనర్ హనుమంతరాయుడు, సీనియర్ నాయకుడు సుదర్శన్‌రెడ్డి, ఎంపిపి కమల నాగరాజు, జడ్పిటిసి రాధాస్వామి తెలిపారు. స్థానిక అలిపిరిస్వామి ఆలయంలో బుధవారం వారు పార్టీ కార్యకర్తల తో సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను దీటుగా ఎదుర్కోవాలంటే కలిసికట్టుగా పని చేయాలన్నారు. అధికార పార్టీ నాయకులు వైసిపి కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం, దాడులకు దిగడం దుర్మార్గం అన్నారు. అనంతరం ప్రతి గ్రామంలో ముగ్గురు చొప్పున కమిటీ సభ్యులను ఎంపిక చేశారు. మాజీ కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రికి వీడ్కోలు పలుకుతూ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

భూముల కబ్జాపై తహశీల్దార్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-రాప్తాడు

మౌనగిరి క్షేత్రం పేరుతో మండలం లోని హంపాపురం గ్రామంలో దళితుల భూములను దౌర్జన్యంగా కబ్జా చేశారని, వారిపై చర్యలు తీసుకో వాలని కోరుతూ బుధవారం సాకే హరి బాధిత రైతులతో కలిసి తహశీల్దార్ విజయకుమారికి వినతి పత్రం ఇచ్చారు. హరి మాట్లాడుతూ హంపాపురం గ్రామ రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 381-4లో 4.23 ఎకరాల ప్రభుత్వ భూమిని దళిత నారాయణ స్వామికి డి పట్టా ఇచ్చారన్నారు. అయితే మౌనగిరి క్షేత్రం పేరుతో పూజారి ఈశ్వరయ్య సుమారు 70 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నార న్నారు. ఇప్పటికే నారాయణస్వామి, రామకృష్ణ, ఆంజనే యులు, గంగమ్మ, వెంకటేశు, ఈశ్వర్‌రెడ్డిల తో పాటు పలువురు పేదల భూములను ఆక్రమిం చుకొని బాధితులపై బెదిరింపులకు పాల్పడుతు న్నారని వాపోయారు. ఆక్రమించుకున్న దళితుల భూములను వదిలివేయాలని, లేనిచో దళిత, గిరిజనులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎల్లన్న, ఎస్సీ, ఎస్టీ రైట్స్ ఫోరం సభ్యులు రామాంజనేయులు, ఎంఎస్ ఎఫ్ నాగేష్, ఎస్సీ ఎస్టీ జేఏసీ వెంకటేష్, గోపాల్, భూ బాధితులు ఆంజనేయులు, నారాయణస్వామి, ప్రసాద్, శివ పాల్గొన్నారు.

తహశీల్దార్ విజయకుమారికి ఫిర్యాదు చేస్తున్న హరి, తదితరులు

నార్పల పిఆర్ ఇంజినీర్‌గా రమణయ్య

ప్రజాశక్తి-నార్పల

మండల ఇన్‌ఛార్జి పిఆర్ ఇంజినీర్‌గా రమణయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలో కొద్ది కాలంగా రెగ్యులర్ పిఆర్ ఇంజినీర్ లేకపోవడంతో కూడేరు మండల రెగ్యులర్ ఇంజినీర్ రమణయ్యకు అదనంగా నార్పల బాధ్యతలు ఇచ్చారు. రమణయ్య మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరి సహకారంతో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం మండలంలోని అన్ని పంచాయతీల ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. పంచాయతీల వారీగా పూర్తయిన పనులు, పెండింగ్ పనులపై ఆరా తీశారు. అలాగే పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు రాంకీ, రంజిత్, చంద్రబాబు, రామేశ్వరి, సునీల్, శ్రీనాథ్, వినయ్, జగదీష్, ప్రత్యూష, జయసింహా, మహేష్, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు కల్పించాలి : సిఐటియు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

ఉపాధి పనులు లేక మండలంలోని పలు గ్రామాల్లో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని, ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పనులు కల్పించాలని సిఐటియు నాయకులు డిమాం డ్ చేశారు. సిఐటియు నాయకులు ఓబులేష్ మాట్లా డుతూ మండలంలోని బొమ్మనహాల్, కురవల్లి, చంద్రగిరి, సిద్దరాంపురం, హరేసముద్రం గ్రామాల్లో అధికారులు కూలీలకు పనులు కల్పించకపోవడం దుర్మార్గమన్నారు. దీనికి తోడు 8 వారాల నుంచి కూలి డబ్బులు అందలేదని, ఇలా అయితే కూలీలు కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించా రు. ఉగాది, రంజాన్ పండుగల సమయంలో కూడా పస్తులుండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి కూలీలందరికీ పనులు కల్పించాలని కోరారు. అలాగే పని ప్రదేశంలో తాగునీరు, నీడ, ప్రథమచికిత్స కిట్లు, పనిముట్లు, తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మండలంలో జాబ్‌కార్డు కలిగిన కూలీలు సుమారు 8వేల మంది ఉండగా బుధవారం కేవలం 400 మందికే పని కల్పించారన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే చాలా మంది కూలీలు గ్రామాలు వదిలి ఇతర ప్రాంతాలకు వలస పోక తప్పదని స్థానికులు పేర్కొంటున్నారు.

నాటుసారా తయారీ, రవాణా, విక్రయం నేరం

ప్రజాశక్తి-శింగనమల

నాటుసారా తయారీ, రవాణా, విక్రయించడం చట్టపరంగా నేరమని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ. కమిషనర్ నాగమద్దయ్య హెచ్చరించారు. నాటుసారా నిర్మూల నలో భాగంగా బుధవారం కమిషనర్ సమక్షంలో మండలంలోని నాగులగుడ్డం తండాలో నవోదయం 2.0లో కార్యక్రమం నిర్వహిం చారు. డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నాటుసారా తాగడం వల్ల కలిగే అనారోగ్య సమస్యల గురించి వివరిం చారు. అనంతరం ప్రజల చేత నవోదయం 2.0 ప్రతిజ్ఞ చేయించారు. నవోదయం ప్రచారరథం నాగులగుడ్డంతండా, కెకె.తండా, నార్పల మండలంలోని గూగూడు గ్రామంలో వీధి వీధినా తిప్పి డప్పు కళాకారుల చేత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎక్సైజ్ సిఐ నాగసునీత రాణి, హెడ్ కానిస్టేబుల్ షఫీ, కానిస్టేబుల్లు గిరీష్‌కుమార్, రంగనాయకులు, జిలాన్, రాధమ్మ, కోమల, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, మహిళా పోలీస్, సర్పంచి, ఉపాధ్యాయులు, గ్రామస్తు పాల్గొన్నారు.

నాటుసారాపై అవగాహన సదస్సులో పాల్గొన్న అధికారులు

బాలల రక్షణ కోసమే పోక్సో చట్టం

ప్రజాశక్తి-గుత్తి

బాలలను రక్షించేందుకే పోక్సో చట్టం ఉందని జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బి.శ్వేత తెలిపారు. పట్టణంలోని కెజిబివిలో బుధవారం మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ రుద్రాక్షి అధ్యక్షతన బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం-2012పై విద్యార్థినులకు అవగాహన సద స్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ చట్టంపై అవగాహన ఉండాలన్నారు. చెడు స్పర్శపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయినులకు తెలపాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ముందుకు రావాలన్నారు. విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం వంటగది, భోజనశాలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాది విసి.గంగాధర్ కుమార్, సామాజిక కార్యకర్త బాలాజీ, కోర్టు టైపిస్ట్ ఎస్.సాధిక్‌వలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్జి బి.శ్వేత

పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ అచీవర్స్ డే

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం జాబ్ అచీవర్స్ డే, 16వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా రాయల్ ఎన్‌ఫీల్డ్, వీల్స్ ఇండియా వంటి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన మెకానికల్ విద్యార్థులకు ప్లేస్మెంట్ ఆర్డర్స్ ఇచ్చారు. అకడ మిక్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. వి..నరసింహారెడ్డి, మెకానికల్ ఇంజినీరింగ్ సెక్షన్ హెడ్ ఎస్.సోమ్లానాయక్, సివిల్ ఇంజినీరింగ్ సెక్షన్ హెడ్ వి.రామకృష్ణారెడ్డి, సామాన్య విభాగాధిపతి షేక్ షబానా, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ హర్ష, సిబ్బంది పాల్గొన్నారు .

నియామక పత్రాలను చూపిస్తున్న ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు

ఎస్ఐకు మాజీ ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

గుత్తి : రామగిరి ఎస్ఐ సుధాకర్‌యాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని బిసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో బుధవారం మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ మోడే శ్రీనివాస్‌యాదవ్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహిస్తోన్న సుధాకర్ యాదవ్‌ను రాజకీయ పార్టీతో ముడి పెట్టడం భావ్యం కాదన్నారు. ప్రకాష్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలని, లేనిచో రెండు రాష్ట్రాల్లోని బిసి సంఘాలను కలుపుకొని ఉద్యమం చేపడ తామన్నారు. కార్యక్రమంలో సుధాకర్‌యాదవ్, లక్ష్మీనారాయణ, సాయి ప్రతాప్ యాదవ్, సూరి, ఓబుళరాజు, రాకేష్ యాదవ్, తిమ్మాపురం శీన పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయం తనిఖీ

నార్పల : స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాన్ని బుధవారం డివిజనల్ పంచాయతీ అధికారి విజయ్‌కుమార్‌రెడ్డి సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 2025-26కు సంబంధించి ఇంటి, కొళా యి పన్నులు, అంగడి లైసెన్సులను సచివాలయం, పంచాయతీ సిబ్బంది కలిసి వసూలు చేయాలన్నారు. ఆయన వెంట మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్యామల, సచివాలయాల కార్యదర్శులు చరణ్, శ్రీనివాసులు, పరశురామ్ ఉన్నారు.

సీమ బలిజ యువజన సంఘం అధ్యక్షులు రమేష్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అనంతపురం

రాయలసీమ బలిజ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు తొండపునాటి రమేష్ జన్మదిన వేడుకల ను ఘనంగా నిర్వహించారు. నగరంలోని మున్నానగర్‌లో ఉన్న రమేష్ నివాసంలో, బలిజ సంఘం కార్యాలయంలో, అర్బన్ టిడిపి కార్యాలయంలో అతని సన్నిహితులు, అభిమానులు, టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌లను రమేష్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు రమేష్‌ను పూలబొకేలు, శాలువాల తో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోనంకి గంగారామ్, నలుబోలు మధు రాయల్ పాల్గొన్నారు.



రమేష్‌కు పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

నేడు వ్యవసాయ అధికారులు, సిబ్బందికి శిక్షణ

ఉరవకొండ : పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం ఉరవకొండ వ్యవసాయ డివిజన్ పరిధిలోని 4 మండలాల ఏవోలు, ఏఇఒలు, ఆర్ఎస్‌కె సిబ్బందికి శిక్షణ ఉంటుందని ఎడిఎ పద్మజ తెలిపారు. ఉదయం 10 గంటలకు శిక్షణ ప్రారంభం అవుతుందన్నారు.

రేపు పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్‌మేళా

ఉరవకొండ : మండలంలోని చిన్నముష్టూరు గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె.అష్రఫ్‌అలీ తెలిపారు. జాబ్‌మేళాలో క్రియేటివ్ ఇంజినీర్స్, హోండా మోటార్స్ సైకిల్, స్కూ టర్స్ ఇండియా లాంటి ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయన్నారు. 10 నుంచి డిగ్రీ వరకూ చదివిన వారు అర్హులన్నారు.

23న ఉచిత వైద్య శిబిరం

ఉరవకొండ : పట్టణంలోని ఆర్‌డిటి రీజనల్ ఆఫీస్ ఆవరణలో ఈ నెల 23వ తేదీ ఉచిత కంటి, గుండె, గొంతు, చెవి మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు దళిత గిరిజనుల హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు గోపాల్, రాష్ట్ర అధ్యక్షులు సాకే రమేష్ తెలిపారు. పట్టణంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ శిబిరంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ వైద్య సేవలు అందిస్తారన్నారు. ఆధార్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు వెంట తీసుకురావాలన్నారు.

సజావుగా పదో తరగతి పరీక్షలు

పుట్లూరు : స్థానిక ఆదర్శ పాఠశాల కేంద్రంలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షలు 2వ రోజైన బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. 274 మందికి గానూ 270 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఇఒ శ్రీదేవి తెలిపారు. పరీక్ష కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ ఆంక్షలు అమలు చేశారు.

ఆధార్ క్యాంప్ ప్రారంభం

పుట్లూరు : మండలంలోని పుట్లూరు, కడవకల్లు సచివాలయాల్లో బుధవారం ఆధార్ క్యాంపులను ప్రారంభించారు. ఆధార్‌లో పేరు, పుట్టినరోజు, తదితర వాటిని సరిదిద్దుకునే అవకాశం కల్పించారు.

ఎల్ఐసి ఏజెంట్ల నిరసన

రాయదుర్గం : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఢిల్లీలో చేపట్టిన ఎల్ఐసి ఏజెంట్ల మహాధర్నాకు మద్దతుగా బుధవారం పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం వద్ద మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఏజెంట్లు నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో పలువురు ఏజెంట్లు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికై విజ్ఞప్తి

రాయదుర్గం : రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఇటీవల పట్టణంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో రెవెన్యూ శాఖకు సంబంధిం చి ఇచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని టిడిపి నాయకులు డిప్యూటీ తహశీల్దార్ సురేష్‌కు విజ్ఞప్తి చేశారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, నల్లపూల వెంకటేశులు, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాలు పురుషోత్తం, దాసరి సత్యనారాయణ, పైతోట శ్రీనివాసులు, తదితరులు డిప్యూటీ తహశీల్దార్‌ను కలిసి ప్రజాదర్బార్‌లో వచ్చిన దరఖాస్తులు సమర్పిం చారు. ఆయా అర్జీలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

పంచాయతీ కార్యదర్శులపై పని భారం తగ్గించాలి

రాయదుర్గం రూరల్ : తీవ్రవత్తిడి, పని భారం తగ్గించాలని కోరుతూ బుధవారం పంచాయతీ కార్యదర్శులు ఎంపిడిఒ కొండన్నకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ వివిధ సర్వేలు, ప్రభుత్వ పథకాలు లాంటి వాటి నిర్వహణతో పని భారం ఎక్కువైందని, వెంటనే పని భారం తగ్గించాలని కోరారు. మండలంలోని 14 మంది గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీలు, సచివాలయాల పనుల ఒత్తిడి, భారం అధికమైన విషయాన్ని వివరించారు. సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటరాముడు, అశోక్, శ్వేత, పద్మిని, శ్రీదేవి, యల్లక్క, అశ్వర్థరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఈడి వీధి దీపాలు ఏర్పాటు

పుట్లూరు : హైదరాబాద్‌లోని మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ సహకారంతో బుధవారం మండలంలోని నారాయణపల్లి గ్రామంలో 50 ఎల్ఈడి వీధి దీపాలు(24 వాట్స్) ఏర్పాటు చేశారు. సి.వెంగనపల్లె గ్రామంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఒఎన్‌జిసి నుంచి జగదీష్, మిత్ర హోలిస్టిక్ నుంచి లక్ష్మిరెడ్డి, సర్పంచి రవిచంద్రారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన వైసిపి నాయకులు

శింగనమల : వైసిపి నియోజకవర్గ నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో పలువురు మండల నాయకులు బుధవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారు జగన్‌కు పూలబొకే ఇచ్చారు. అనంతరం నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై వారు చర్చించారు. జగన్‌ను కలిసిన వారిలో మండల కో-ఆప్షన్ సభ్యులు అలీబాషా, జెల్లి.శ్రీనివాసులు యాదవ్, మత్స్యకార సంఘం అధ్యక్షులు బెస్త వెంకటనారాయణ, జిల్లా యువజన విభాగం కార్యదర్శి కొప్పెర్ల నాగవర్ధన్‌రెడ్డి, దుద్దుకుంట భాస్కర్ రెడ్డి, లగ్గిశెట్టి రాజు, రఫీ, ఫకృద్దీన్, అబ్దుల్లా, ఆటో దాదు పాల్గొన్నారు.

ఆర్థిక సమస్యలతో యువకుడు ఆత్మహత్య

గుత్తి : ఆర్థిక సమస్యలతో సతమతమైన ఓ యువకుడు బుధవారం గుత్తి రైల్వేస్టేషన్‌లో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. జిఆర్‌పి ఎస్ఐ నాగప్ప తెలిపిన వివరాలు.. నంద్యాల జిల్లా అవుకు మండలంలోని గోరుమాండ్లపల్లి గ్రామానికి చెందిన శ్రీరాములు, మనెమ్మ దంపతుల కుమారుడు మహేంద్ర(25) అల్ట్రాటెక్ సిమెంటు పరిశ్రమలో పని చేసేవాడు. తన తల్లి అనారో గ్యానికి గురవడంతో దాదాపు రూ. 3 లక్షలు అప్పు చేసి ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స చేయించాడు. అప్పుల భారంతో మానసికంగా కుంగిపోయాడు. ఆదివారం సిమెంట్ పరిశ్రమకు వెళ్తానని ఇంట్లో చెప్పి బయల్దేరాడు. గుత్తి రైల్వేస్టేషన్‌లో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై జిఆర్‌పి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

రాయదుర్గం : పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద అన్న క్యాంటీన్ వెనుక ఓ వీధిలో బుధవారం స్థానికులు గుర్తు తెలియని పురుషుడి మృతదేహాన్ని గుర్తించారు. అతడి గురించి తెలిసిన వారు నంబర్‌కు 9440901869 సమాచారం ఇవ్వాలని సిఐ జయనాయక్ కోరారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మామిడి తోట దగ్ధం

నార్పల : నార్పల సమీపంలోని పులసనూతల కెనాల్ సమీపంలోని ఓ మామిడి తోటలో బుధవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవడం వల్ల మంటలు చెలరేగి చెట్లు కాలిపోయాయి. బాధితులు తెలిపిన వివరాలు.. పున్నపు లక్ష్మినారా యణ 4 ఎకరాల్లో మామిడి చెట్లు పెంచుతున్నాడు. మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యుల్ వల్ల మామిడి చెట్లు దగ్ధమయ్యాయి. పంట చేతికొచ్చిన సమయంలో ఇలా జరగడంతో రైతు కన్నీరు మున్నీరయ్యాడు. ఈ ప్రమాదంతో లక్షల రూపాయల నష్టం జరిగినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు.

టిడిపి నాయకుడికి పరామర్శ

గుత్తి : మున్సిపాలిటీలోని 8వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి, గుత్తి ఆర్ఎస్‌కు చెందిన అబ్దుల్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. దీంతో పామిడి, గుత్తి మండలాల టిడిపి ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్ బుధవారం ఆయన ఇంటికి వెళ్లి అబ్దుల్‌ను పరామర్శించారు. మీకు గుమ్మనూరు కుటుం బం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట నాయకులు దిల్‌కా శీన, చికెన్ శీన, బి.రమేష్, సాల్మన్‌రాజా, పిల్లెల్లి కృష్ణయ్య, భీమ ఉన్నారు.

అబ్దుల్‌ను పరామర్శిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్